ఆరెకటికల సంక్షేమానికి కృషి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆరెకటికలు

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 19 : ఆరెకటికల సంక్షేమానికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఆయనను సన్మానించి వారి సమస్యలను వినతి రూపంలో అందజేశారు. కార్యక్రమంలో ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్, నాయకులు సుధాకర్‌రెడ్డి, మల్లేశం, భాజారామ్, శివరాములు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫత్తేపూర్‌లో పూజలు..

పాలమూరు, మార్చి 19 : ఫత్తేపూర్ మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించి అమ్మవారి శేషవస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కృష్ణయ్య, ఈవో మ దనేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

మక్తల్ టౌన్, మార్చి 19 : చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సీఐ చంద్రశేఖర్ అన్నారు. నారాయణపేట జిల్లా విద్యార్థులు మెదక్ జిల్లా రామాయంపేటలో జరిగిన ఎనిమిదో రాష్ట్రస్థాయి మౌంటెన్ సైక్లింగ్ రేస్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. శ్రీచాతుర్య 9వ ర్యాంక్, వినయ్ 7వ ర్యాంక్, అక్షర 12వ ర్యాంక్, చక్రవర్తి 11వ ర్యాంక్, మహేశ్వరి 15వ ర్యాంక్, అబ్దుల్ రెహమాన్ 20వ ర్యాంక్ సాధించడంతో మంగళవారం సీఐ అభినందించారు.

వేరుశనగ@క్వింటా రూ.7,226

జడ్చర్ల, మార్చి 19 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో వేరుశనగకు అత్యధికంగా క్వింటా రూ.7,226 ధర పలికింది. మంగళవారం మార్కెట్‌కు వేరుశనగ, మొక్కజొన్న, ఆముదాలు, జొన్నలు, రాగులు, పెబ్బర్లు, సన్‌ఫ్లవర్ అమ్మకానికి వచ్చాయి. 1,381క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.7,226, కనిష్ఠంగా రూ.4,02ల9, మధ్యస్థంగా రూ.7,206 ధర పలికింది. సన్‌ఫ్లవర్ క్వింటాకు రూ.3,762 ధర పలికింది. ఆముదాలు రూ.5,979, పెబ్బర్లు రూ.6,150, జొన్నలు రూ.5,301, రాగు లు రూ.4,211, మొక్కజొన్నకు రూ.2,234ధర పలికింది.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

పాలమూరు, మార్చి 19 : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద పోలీస్‌శాఖ 144 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేశారు. యస్మన్‌గండ్ల, నవాబ్‌పేట, రాజాపూర్, బాలానగర్, జిల్లా కేంద్రంలోని క్రీస్తుజ్యోతి పరీక్ష కేంద్రాలను డీఈవో రవీందర్ తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 59 పరీక్ష కేంద్రాల్లో 12,718 మందికి గానూ 12,669 మంది హాజరుకాగా 49 మంది గైర్హాజరయ్యారు.

25మంది గైర్హాజరు

నారాయణపేట రూరల్, మార్చి 19 : జిల్లా వ్యాప్తంగా 38 పరీక్ష కేంద్రాల్లో 7,678మందికి గానూ 7,653 మంది హాజరు కాగా 25మంది గైర్హాజరైనట్లు డీఈవో అబ్దుల్ ఘని తెలిపారు.

రుణాలను చెల్లించాలి

భూత్పూర్, మార్చి 19 : రైతులు సింగిల్‌విండో ద్వారా తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను చెల్లించాలని ఓఎస్‌డీ సింగిల్ విండో జిల్లా అధికారి కోదండ రాములు తెలిపారు. మంగళవారం సింగిల్‌విండో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 58 మంది రైతులు 122 రకాలకు సంబంధించి దాదాపు రూ.70లక్షల రుణాలను తీసుకున్నట్లు వివరించారు. రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామ శివారులో గల భూమి సర్వే నెం.619/ఆ3, 619/ఆ3, 621/ఆ5, 621/ఆ5, ప్లాట్ నెం.57 పార్ట్ 58, విస్తీర్ణం 248.00 చదరపు గజముల యజమాని అయిన శ్రీమతి బండారి ప్రియాంక భర్త ఆస్కాని శ్రీనివాసాచారి, నివాసము ఇంటి నెం.1-428/1, వెంకట్‌పతిరావు కాలనీ, బంగారు మైసమ్మ దేవాలయం వెనుక, బాదేపల్లి గ్రామం, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా గారి దగ్గర నా క్లయింటు కొనుటకు నిర్ణయించుకొని ప్లాట్ యజమానికి పెద్ద మొత్తములో బయానా చెల్లించి ప్లాట్ విక్రయ అగ్రిమెంట్ పొందియుండిరి. కావున పై కనబరచిన ప్లాట్ విషయంలో ఎవరికైనను ఎటువంటి అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్నయెడల వాటికి సంబంధించిన పత్రాల యుక్తముగా ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి (7) రోజులలోపు తమ ఆక్షేపణలు ఈ క్రింద కనబరచిన చిరునామాకు తెలియజేయవలెను. నిర్ణయించిన కాలవ్యవధి తరువాత వచ్చే ఆక్షేపణలు పరిగణలోకి తీసుకోబడవు. అందుకు వారే బాధ్యత వహించవలసియుండును. ఆక్షేపణలు కాలవ్యవధిలో రానియెడల ఇట్టి ప్లాట్‌పై ఎటువంటి ఆక్షేపణలు లేనట్టుగా భావించి కాలవ్యవధి అయిన వెంటనే నా క్లయింటు పై మాయించిన ప్లాట్ తన పేర రిజిస్ట్రేషన్ చేసుకోగలదు.

పై కనబరచిన ప్లాటు యొక్క హద్దులు :
తూర్పు: 40'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.53 & 54 **ఉత్తరము:** ప్లాటు నెం.59, **దక్షిణము:** ప్లాటు నెం.57 మిగతా భాగము.

శంకర్ నారాయణ ఝవార్, MBA, LL.B., న్యాయవాది.
చంద్రా గార్డెన్ కమాన్ దగ్గర, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా . ఫోన్ నెం.9849573451

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Pedda Darpalli Village కి చెందిన Smt. Pallemoni Bhagyamma W/o Pallemoni Devender, age 35 years, Occ: Agri., R/o H.No.4-84/19, Pedda Darpalli Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవలసిన దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house bearing No.4-84/19 (1-5 old), constructed in open residential plot admeasuring 219.77 Sq.Yrds., plinth area 336.37 SFT., out of Sy.No.60A12 situated at Pallemoni Colony, Pedda Darpalli, Hanwada Mandal, Mahabubnagar Dist., Which is bounded as under : **East:** House of Anjilaiah, **West:** House of Sahadev, **North:** House of Bheemaiah, **South:** 12 Ft. wide road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Dorepalli Village కి చెందిన Bichain Shashikala W/o Srinu Goud @ B. Srinivasulu, age 44 years, Occ: Business, R/o H.No.11-34/1, Dorepalli Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Bichala Ashiwini D/o B. Srinivas Goud, age 22 years, Occ: Student, R/o H.No.11-34/1, Dorepalli Village, Maddur Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop.Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house bearing No.5-92/1, assessment No.778, constructed in two residential plots admeasuring 76.22 Sq.Yrds., plinth area 423.6 SFT., situated at Dorepalli village, Maddur Mandal, Narayanpet Dist., Which is bounded as under : **East:** Maddur to Kosgi Road, **West:** House of Ananthaiah Goud, **North:** Road, **South:** House of Ashok Goud.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు T. Srikanth S/o Late T. Yadagiri, age 28 years, Occ: Business, R/o H.No.12-1-274, Asif Nagar, Mallepalli, Hyderabad, **Applicant / Borrower,** Smt. Tolichukka Supriya W/o Tolichukka Srikanth, age 23 years, Occ: Housewife, R/o H.No.12-1-614/A, Syed Ali Guda, Murad Nagar, Asif Nagar, Humayun Nagar, Hyderabad. **Co-Borrowers/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing plot No.5, admeasuring 145 Sq. Yrds., out of Sy.No.30/A, situated at Marikal Village, Marikal Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** 20Ft. wide road, **West:** Others Land, **North:** Plot No.4, **South:** 20Ft. wide road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Madishetty Vishwanatham S/o Madhishetty Narsimulu, age 32 years, Occ: Business, R/o H.No.15-53, Brahman Wadi, Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
Non-agricultural land admeasuring 10 guntas out of Sy.No.1093/a/1/1/1 situated at Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist. which is bounded as under; **East:** Land of Janardhan Reddy, **West:** Land of B. Vijaya Laxmi, **North:** Land of Kudumula Venkatramulu, **South:** Road

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Palamuri Narahari S/o Palamuri Balraj, age 32 years, Occ: Agri, R/o H.No.1/94/A, Nagireddipalli Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing No.51, admeasuring 200.00 Sq.Yrds., out of Sy.No.187, situated at Mddur Village Shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** 15 Ft. wide road, **West:** Plot No.52, **North:** Plot No.38, **South:** 18 Ft. Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Bhanavath Raju Nayak S/o Lambadi Govindu, age 45 years, Occ: Business, R/o H.No.8-70/1, Buddegani Thanda, Narva Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Smt. Bhanavath Kamalamma W/o Raju Naik, age 40 years, Occ: Business, R/o H.No.8-70/1, Buddegani Thanda, Narva Mandal, Narayanpet Dist., **Co-Borrowers/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing plot No.5, admeasuring 156.56 Sq. Yrds., out of Sy.No.41/RU, 41/LU situated at Marikal Village shivara of Marikal Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Land of Basworaj, **West:** 20 Ft. wide road, **North:** Plot No.4, **South:** Plot No.6.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Tousif Shahed S/o Mohammed Yaseen, age 29 years, Occ: Doctor, R/o H.No.4-8-91/1, Gopalpet street, Narayanpet town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing No.18 admeasuring 906 Sq.Yrds., out of Sy.No.228 situated at Real Township Block A, Vallampalli Village, Utkoor Mdl., Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No. 19, 20, 21, 22, 23, 24, **West:** Other's Land, **North:** Other's Land, **South:** 30Ft. Wide road & 33 Ft. wide road

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు MD. Younus Saleem Siddiqui S/o MD. Rasheed Siddiqui, age 35 years, Occ: Business, R/o H.No.8-133, Bapuji Nagar, Makthal town & Mandal, Narayanpet Dist. **Applicant / Borrower,** Smt. Rihana Begum W/o Yousuf, age 53 years, Occ: Housewife, R/o H.No.8-133, Bapuji Nagar, Makthal town & Mandal, Narayanpet Dist. **Co-Borrowers/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing No.38 & 39, admeasuring 300.00 Sq. Yrds., out of Sy.No.937/a & 939/a, situated at Star City, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No.37, **West:** Plot No.40, **North:** Plot No.35 & 34, **South:** 25 Ft. Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష
- సర్వే దరఖాస్తుల పరిశీలన
- నర్వలో పరీక్ష కేంద్రాలు, తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల తనిఖీ

నర్వ తాశీల్దార్‌కా ర్యాలయంలోవిన తులుసీ స్వీకరిస్తున్న నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నర్వ, మార్చి 19 : మండల కేంద్రంలో కలెక్టర్ శ్రీహర్ష మంగళవారం విస్తృతంగా పర్యటించారు. జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహిస్తున్న టెన్త్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని సీఎస్ బషీర్‌ను అడిగి తెలుసుకున్నారు. సెట్ -1, సెట్ -2 పేపర్ల వినియోగంపై ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లను నిర్మించాలని, ఆవరణను చదును చేయాలని సూచించారు. పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి ఎఫ్‌ఎల్‌ఎన్ సిలబస్ అమలుపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. తరగతి గదుల్లో విద్యార్థులు తయారు చేసి అతికించిన చార్ట్‌లు, బొమ్మలు బాగున్నాయని ప్రశంసించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి పెండింగ్‌లో ఉన్న 75 సర్వే దరఖాస్తులను వారంలోగా పూర్తి చేయాలని సర్వేయర్‌ను ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి వాటిని తొందరగా పరిష్కరించాలని తాసీల్దార్ మల్లారెడ్డికి సూచించారు. తదనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులకు సంబంధించిన మూడు నెలల బయోమెట్రిక్ హాజరు పట్టికను పరిశీలించి అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. చివరగా పీహెచ్‌సీ ప్రోగ్రెస్‌ను తెలుసుకుని వైద్యులు, సిబ్బందిని అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీవో సుదర్శన్, వెంకటరమణ, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

బల్క్‌మిల్క్‌చిల్లింగ్ యూనిట్లు పూర్తి చేయాలి

నారాయణపేట టౌన్, మార్చి 19 : జిల్లాలో బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ల పనులను ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. మంగళవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మూడు రూట్ల ద్వారా పాల సేకరణ చేపట్టి, బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్లలో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూడువేల లీటర్ల పాలను సేకరించి వాటిని భద్రపరిచేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాస్, అనిరుధ్ ఆచారి, డిప్యూటీ డైరెక్టర్ కవిత పాల్గొన్నారు.

కామర్స్‌తో మంచి భవిష్యత్

- పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్

పాలమూరు, మార్చి 19 : పీయూలో మంగళవారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో బీకాం విద్యార్థులకు 'ప్రేరణ'లో భాగంగా పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కామర్స్‌తో ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం సీనియర్ ప్రొఫెసర్ చెన్నప్ప, అప్పారావు, ప్రొ.కృష్ణవైతన్య, వెంకటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు టీసీఏ ప్రాధాన్యత, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సహాయ కన్వీనర్ డా.అనురాధరెడ్డి, కళాశాల అధ్యాపకులు రంగప్ప, సురేశ్, వెంకటేశ్, మహేందర్, రవీందర్, గణేశ్, అనిల్, నవీన్‌గౌడ్, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీయాలి

పాలమూరు, మార్చి 19 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కళాశాల స్థాయి నృత్య, పాటల పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కల్చరల్ కోఆర్డినేటర్ పుష్పలత మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం ఈవెంట్స్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

మూసాపేట(అడ్డాకుల), మార్చి 19 : అడ్డాకుల మండలంలోని కందూరులో మంగళవారం జమ్ములమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు వైభవంగా జరిగాయి. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య వేదస్వస్తి, గవ్యాంత పూజలు, మార్జనులు, వాస్తుపూజ, వాస్తుహోమం, మూలమంత్ర హోమాలు, గ్రామ ప్రదక్షిణ, జలాధివాసం, శాంతికుంభస్థాపన, మండపార్చన, శాంతి, అంగ ప్రత్యంగ, సంధాన హోమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని భాజాభజంత్రీల మధ్య ఊరేగించారు. బుధవారం యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఉంటాయని, భక్తుల అధికసంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

పట్టా భూమిగా మార్చాలి

మహ్మదాబాద్, మార్చి 19 : పట్టా భూమిని సీలింగ్ పట్టా నుంచి తొలగించాలని మహ్మదాబాద్ రైతులు మంగళవారం తాసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొన్నేండ్ల క్రితం మల్కాచెరువు సమీపంలో శేరీ స్థలానికి సంబంధించిన పలు సర్వే నంబర్లలో పట్టా భూమి ఉన్నదన్నారు. ప్రభుత్వం నుంచి రైతుబంధు, రైతుబీమా అందుతున్నదని, ఆ భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ తప్పిదం వల్ల కొంతమంది రైతులకు చెందిన పాలాలు సీలింగ్ పట్టాకు మారడంతో అమ్మకానికి, కొనుగోళ్లకు ఇబ్బందిగా మారిందన్నారు. తమపై దయతలచి సీలింగ్ పట్టా నుంచి తొలంగించి పట్టా భూములుగా మార్చాలని తాసీల్దార్‌ను కోరామన్నారు. కార్యక్రమంలో మహ్మదాబాద్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

సత్తా చాటిన పేట క్రీడాకారుడు

బంగారు పతకం సాధించిన రవికుమార్

నారాయణపేట, మార్చి 19 : చండీగఢ్‌లో 21వ తేదీ వరకు ఆలిండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 2024 పోటీలు కొనసాగుతున్నాయి. ఈపోటీల్లో పేట జిల్లాకు చెందిన రవికుమార్ సత్తాచాటి బంగారు పతకం సాధించినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు. బంగారు పతకం సాధించడం పట్ల అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

విజయవంతంగా ఎడ్ల సంత

దామరగిద్ద, మార్చి 19 : మండలకేంద్రంలో ఎడ్ల సంత విజయవంతంగా కొనసాగుతున్నది. ఈ మంగళవారంతో ఆరవ సంత కాగా, మొదలైనప్పటి నుంచి నేటి వరకు ఎడ్లు, మేకల వ్యాపారం బాగా వృద్ధి చెందింది. నారాయణపేటలో కొన్ని నెలల కిందట ఎడ్ల సంత ఎత్తివేయడంతో దామరగిద్దలో విజయవంతంగా కొనసాగుతున్నది.

సంపూర్ణ ఆరోగ్యమే సర్కారు లక్ష్యం

విక్రమ్‌కు టుంబసభ్యులకుఎల్ వోసీఅం దజేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, మార్చి 19 : రాష్ట్రంలోని ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. పట్టణానికి చెందిన విక్రమ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రూ.2.25లక్షల ఎల్‌వోసీని మంగళవారం క్యాంప్ కార్యాలయంలో బాధితుల కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ కింద రూ.15 లక్షల వరకు ప్రభుత్వం వైద్య ఖర్చులకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, గాయత్రీఅనిల్, రవికుమార్, రాజు, నర్సింహ, ఉమర్ తదితరులు ఉన్నారు.

తండాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ఎర్రవాడ్కతండాలో సేవాలాల్ దేవాలయని ర్మాణ పనులను ప్రారంభిస్తున్నఎమె ల్యేఅని రుధ్‌రెడ్డి

నవాబ్‌పేట, మార్చి 19 : గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటేశ్వరతండా గ్రామపంచాయతీ మదిర ఎర్రవాడ్కతండాలో మంగళవారం సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణ పనులను